# అందరికీ అందుబాటులో విదేశీ వైద్యవిద్య

లమెడిసిన్ చదవాలనే ప్రజ్ఞావంతులైన విద్యార్థులకు విదేశీవైద్యవిద్య అందుబాటులోకి వచ్చింది. యూరప్‌లోని ఉక్రెయిన్, బెలారస్‌వంటి దేశాలతోపాటు చైనాలో 6-7 లక్ష లతో ఎం.బి.బి.ఎస్ అభ్యసించవచ్చు. దీనికి సంబంధించిన అవకాశాలను మెడికో అబ్రాడ్ కన్సల్టెన్సీ మేనేజింగ్ పార్టనర్ వి.రాజారామ్‌ఇటీవల జూబ్లీహిల్స్‌లోని సంస్థ కార్యాల యంలో నిర్వహించిన అవేర్‌నెస్ సమావేశంలో వివరించారు.

మధ్యతరగతి కుటుంబంలో ఒక డాక్టర్ తయారు కావాలనే ఉద్దేశంతో తాము మెడికో అబ్రాడ్‌ను స్థాపించామని, ఇదే లక్ష్యంతో నెల్లూరు, కర్నూలు, వైజాగ్, వరంగల్ ప్రాంతాల్లో కో-ఆర్డినేటింగ్ కార్యాలయాల్ని ప్రారంభించామని ఆయన తెలిపారు.

చైనాలోగల జింఝౌ మెడికల్ యూనివర్సిటీ, మధ్య ఆసియా ప్రాంతంలోని ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ కిర్గిజిస్థాన్, ఉక్రెయిన్‌లోఒడిస్సా స్టేట్ మెడికల్ యూని వర్సిటీలలో వైద్యవిద్యను మధ్యతరగతి ఆదాయ వర్గాలవారికి అందుబాటు వ్యయంతో అందించే కర్తవ్యాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. జింఝౌ మెడికల్ యూనివర్సిటీ ఇంగ్లీషు మీడి యంలో బోధిస్తూ అమెరికా, ఇంగ్లాండ్, కెనడాల్లో శిక్షితులైన సిబ్బందితో, వైద్యపరంగా 7,000పైగా పడకలుగల ఆసు పత్రులను కలిగి ఉందని, ఎంతో సౌకర్యవంతమైన హాస్టళ్లు, ఆహ్లాదకరమైన వాతావరణంతో ఈ విశ్వవిద్యాలయం పేరుప్రఖ్యాతులను సంపాదించుకుందని వివరించారు. మొత్తం



అధునాతన వసతులతో కూడిన ల్యాబ్‌లో విద్యార్థులు
(ఇన్‌సెట్లో మెడికో అబ్రాడ్ ఎండి రాజారామ్)

కోర్సు వ్యవధి ఐదున్నర సంవత్సరాలుకాగా, ఒక సంవత్సరం చేయాల్సిన ఇంటర్న్‌షిప్‌ను భారతదేశంలోనైనా అవకాశం కల్పిస్తోంది. 6-7 లక్షల రూపాయల ఖర్చవు తుందని చెప్పారు. అదేవిధంగా ఇంటర్నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ కిర్గిజిస్థాన్ రూ. 6.5లక్షల నుంచి రూ.7లక్షలతో విద్యార్థులను అమి తంగా ఆకర్షిస్తోందని, ఇప్పటి వరకు వందమందికిపైగా భారతీయ విద్యార్థులు అభ్యసిస్తున్నారని రాజారామ్ చెప్పారు. ఒడిస్సా స్టేట్ మెడికల్ యూనివర్సిటీ ఐరోపా విద్యా విధానాన్ని కాంక్షించే విద్యార్థులను ఆకర్షించడంలో ముందున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో అనేకమంది ఈ యూనివర్సిటీలకు తరలివెళుతున్నారని, ఇటువంటి విద్యార్థులకు మెడికో అబ్రాడ్ అండగా నిలుస్తుందని వివరించారు.